www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 133 | హైదరాబాద్ | శనివారం | 06-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు




**హైదరాబాద్ సెప్టెంబర్ 05 (సిద్దిపేట పవర్):** మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB)లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.

రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని... రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్‌బీలో 5 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం కోరారు.



## ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ గణపతి హోమం..

• విఘ్నాలు తొలగాలని పూజలు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ గణపతి హోమం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. సతీమణి శోభతో కలిసి మధ్యాహ్నం 12 గంటలకు కేసీఆర్ పూజలో పాల్గొననున్నారు. ప్రతి ఏటా వినాయకచవితి నవరాత్రులలో కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విఘ్నాలు తొలగాలని కేసీఆర్ పూజలు చేయనున్నారు. ఐదు రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌస్ లోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నారు. ఎర్రవల్లి ఫాంహౌస్ కు పలువురు బీఆర్ఎస్ నాయకులు చేరుకున్నారు.

కొన్ని రోజుల క్రితం కల్వకుంట్ల కవిత హరీష్ రావు,

మిగతా 2వ పేజీలో..

# రెండో సారి మూడో సారి సీఎం కావాలని నాకు ఉంది



- గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ
- విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య

## ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



- దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు
- హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక అని వ్యాఖ్య
- శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు : కేటీఆర్



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు అనే విషయం.. అదే రాజ్యాంగంపై ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డికి తెలియదా...? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. అబద్ధపు హామీలు, గారడీ గ్యారెంటీలను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన పాపానికి తమ చెప్పుతో తామే కొట్టుకునే దుస్థితి వచ్చిందని ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ తన గోసను వెల్లగక్కితే అక్రమ కేసుల పేరిట వేధిస్తారా..? అని ప్రశ్నించారు.

యూరియా దొరకక కళ్లముందే పంట ఎండిపోవడంతో ఆక్రోశంలో మాట్లాడిన రైతుపై కక్షగట్టి అర్ధరాత్రి నుంచి పోలీసులను అతని ఇంటిపైకి పంపించి రైతు లక్ష్మణ్‌ను అతని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తారా..? దేశానికే అన్నం పెట్టే రైతుపై ఈ రకంగా అక్రమంగా కేసు బనాయించడం దుర్మార్గమైన చర్య కాదు.. సీఎం దిగజారుడుతనానికి కూడా నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యంలో బస్తా యూరియాకు దిక్కులేక అల్లాడుతున్న అన్నదాతలకు కనీసం నిరసన తెలిపే హక్కు

మిగతా 2వ పేజీలో..

## విద్యారంగానికి తీవ్ర అన్యాయం

టీచర్ల ఘోషను పట్టించుకోవాలి

ఇప్పటికీ సమయానికి జీతాలు రావడంలేదు

వర్సిటీలకు వెయ్యి కోట్లు ఇస్తామని ప్రకటనలివ్వడం కాదు సకాలంలో జీతాలు చెల్లించండి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




**సిద్ది పేట పవర్, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయులకు, విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, కనీసం వారి సమస్యలను, ఘోషను సర్కార్ పట్టించుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోని మారియట్ హోటల్ సమీపంలో ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహానికి రాంచందర్ రావు పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాంచందర్ రావు మాట్లాడుతూ.. భారతదేశ నిర్మాణంలో, అలాగే విద్యావ్యవస్థలో అనేక మార్పులకు కారణమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన అవసరముందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు చేశారు. ఇప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయులు, టీచర్లకు సకాలంలో జీతాలు అందించడంలేదని, రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులకు పెన్షన్ల విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఫైరయ్యారు. సమాజంలో భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతిఒక్కరి ధర్మమని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా విశ్వవిద్యాలయాల ప్రగతికి, విద్యా వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయాలకు రూ.వెయ్యి కోట్లు ఇస్తామని కేవలం ప్రకటనలు గుప్పించడం కాదని, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థలను అభివృద్ధి దిశగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని రాంచందర్ రావు సూచించారు.

## ఎమ్మెల్యేలు కోరుకుంటే.. మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళతామన్న మహేశ్ కుమార్ గౌడ్

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళుతున్నామన్న టీపీసీసీ చీఫ్

సీబీఐలో కొంత లొసుగులు ఉన్న మాట వాస్తవమేనని వ్యాఖ్య



**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

ముఖ్యమంత్రి పదవిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, నా కాంబినేషన్ సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే రాబోయే ఎన్నికలకు వెళ్తామన్నారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సీఎం అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో

మిగతా 2వ పేజీలో..

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?: కవిత

- యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అన్న కవిత
- లక్ష్మణ్ యాదవ్ అనే రైతును పోలీసులు వేధించారని మండిపాటు
- పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శ



## బీజేపీ ఒక భస్మాసుర హస్తం..

బీజేపీతో కలిస్తే బీఆర్ఎస్ మాదిరిగానే చీలిపోతారన్న నారాయణ

టీడీపీ, జనసేనకు కూడా బీఆర్ఎస్ గతే పడుతుందని జోస్యం

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఉద్దేశపూర్వకంగానే చంపేస్తున్నారని విమర్శ





## ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కేసీఆర్ గణపతి హోమం..

మొదటిపేజీ తరువాయి

సంతోష్ లపై తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. హరీష్ కారణంగానే కేసీఆర్ బద్నాం అవుతున్నారని.. ఆయన అవినీతికి పాల్పడ్డాడని విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మొత్తం వ్యవహారం హాట్ టాపిక్ గా మారి రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.



## ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం రాజ్యాంగం కల్పించిన హక్కు : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కూడా లేదా... రాజ్యాంగాన్ని పట్టుకుని ఫోజులు కొట్టే రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

పదేళ్లపాటు ఎన్నడూ లేని యూరియా సంక్షోభాన్ని తన చేతకానితనంతో సృష్టించిన రేవంత్‌పై కోపాగ్నితో రగిలిపోతున్న లక్షలాది రైతులపై కేసులు పెట్టే దమ్ము ఈ సర్కారుకు ఉందా..? పల్లెపల్లెనా ఈ సర్కారుపై దుమ్మెత్తిపోస్తున్న రైతులందరిని అరెస్టు చేయడానికి ఈ పోలీసులు సరిపోరు. ఈ రాష్ట్రంలో ఉన్న జైళ్లు కూడా సరిపోవు. కడుపుకాలిన తెలంగాణ రైతులతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో రేవంత్ రెడ్డి, తన పాత గురువును అడిగి తెలుసుకుంటే మంచిది. ఇకనైనా ఈ అక్రమ కేసులు బనాయించి అమాయక రైతు లక్ష్మణ్‌ను వేధించడం మానుకోకపోతే, అతనికి రక్షణ కవచంగా బీఆర్ఎస్ ఉంటది. రాష్ట్రంలోని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది అని కేటీఆర్ తేల్చిచెప్పారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.



## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?: కవిత

- యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అన్న కవిత
- లక్ష్మణ్ యాదవ్ అనే రైతును పోలీసులు వేధించారని మండిపాటు
- పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శ

**హైదరాబాద్ సెప్టెంబర్ 05(సిద్దిపేట పవర్):**

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్ట వ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తుపెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.

## తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించండి

**హైదరాబాద్ సెప్టెంబర్ 05(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో 'ఖేలో ఇండియా గేమ్స్' నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయను కోరినట్లు మంత్రి వాకాటి శ్రీహరి తెలిపారు. గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌కి ఆర్థికంగా సహాయం చేయాలని, క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలతోపాటు ఆర్థిక సహకారం కూడా అందించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. త్వరలో మూడు రోజుల పాటు తెలంగాణలో పర్యటిస్తామని కేంద్ర మంత్రి చెప్పినట్లు మంత్రి వాకాటి తెలిపారు.



# రెండో సారి మూడో సారి సీఎం కావాలని నాకు ఉంది

- గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ
- విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య

**హైదరాబాద్ సెప్టెంబర్ 05(సిద్దిపేట పవర్):**



శిల్పకళా వేదికలో శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టుకుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టుకున్నట్లు తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు.

**తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలి..**

ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, BMW, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు.

**కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా..**

కేజీ టు పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్బంధ విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. brs ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీలు పెట్టుకొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

**గురుపూజోత్సవం గత ప్రభుత్వంలో జరిగిందా...**

గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీచర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీచర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

## ఎమ్మెల్యేలు కోరుకుంటే.. మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం

మొదటిపేజీ తరువాయి


ముఖ్యమంత్రి పదవిపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, నా కాంబినేషన్ సక్సెస్ ఫుల్‌గా నడుస్తోందని రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే రాబోయే ఎన్నికలకు వెళ్తామన్నారు. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సీఎం అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని అధిష్టానం చూస్తోందన్నారు. రాజగోపాల్ రెడ్డితో హైకమాండ్ మాట్లాడుతోందని చెప్పారు.

**10 రోజుల్లో అన్ని కమిటీలు:**

రిజర్వేషన్ అంశం తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని, రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానం ఆమోదించాలని గవర్నర్ ను కోరామన్నారు. మా విజ్ఞప్తికి గవర్నర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. త్వరలో గ్రామ, మండల, జిల్లా కమిటీలు ప్రకటించబోతున్నామని 10 రోజుల్లో అన్ని కమిటీలు పూర్తి చేస్తామన్నారు. కమిటీలు లేకపోయినా పార్టీని బలోపేతం చేశామన్న ఆయన పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఉండబోతున్నదన్నారు. మీనాక్షి నటరాజన్ పాదయాత్ర సక్సెస్ అయిందని, జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందనే నమ్మకంతో ఆశావహులు పెరిగారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.

**ఒక ఫ్లైట్ లో వెళ్తే ములాఖత్ అయినట్టా?:**

సీఎం, హరీశ్ రావు ఒకే విమానంలో వెళ్తే కాళ్లు మొక్కినట్టా? నేను, కవిత ఒకే విమానంలో చాలా సార్లు ప్రయాణించాం. అంత మాత్రాన ములాఖత్ అయినట్టా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను పార్టీలో చేర్చుకోమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే కక్ష పూరితం అంటారని అందువల్లే కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించామన్నారు. బీజేపీ వాళ్లు సీబీఐ ఎంక్వైరీ అడిగారు కదా, నిజాయితీగా దర్యాప్తు చేయించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని మా అనుమానం అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లలో కార్యకర్తలు జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా విషయంలో కేంద్రం వైఫల్యంతోనే రైతులకు ఇబ్బంది ఏర్పడిందన్నారు.





## ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

- దేశంలో ఎక్కడా లేనివిధంగా మండపాలకు ఉచిత కరెంట్ అందిస్తున్నామన్న ముఖ్యమంత్రి
- 71 ఏళ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీకి అభినందనలు
- హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీక అని వ్యాఖ్య
- శనివారం జరగనున్న నిమజ్జనానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్ సెప్టెంబర్ 05(సిద్దిపేట పవర్):**

గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశ్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరం అన్ని మతాలను గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. శనివారం జరగనున్న నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, జాగ్రత్తగా పూర్తిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ సహా ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని ఆయన వెల్లడించారు.

ఆగస్టు 27న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి పూజతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 'విశ్వశాంతి మహాశక్తి గణపతి' పేరుతో 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో మట్టి, స్టీల్, వరి పొట్టుతో రూపొందించిన ఈ భారీ విగ్రహాన్ని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురువారంతో స్వామివారి దర్శనం ముగిసింది. ప్రస్తుతం, ఈ భారీ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ముఖ్యమంత్రి మాటలు రైతులను మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయి

**హైదరాబాద్ సెప్టెంబర్ 05(సిద్దిపేట పవర్):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు రైతులను మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క రంగం సరిగా లేదు.. సీఎం సమీక్షలు నిర్వహించడమే మరిచాడు అని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

హాస్టళ్లలో పరిస్థితి దయనీయంగా ఉంది. విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు తమ సొంత ఖర్చులతో భోజనం పెట్టించే పరిస్థితి నెలకొంది. కోడిగుడ్లు, కిరాణా దుకాణాలకు బిల్లులు రాక వారి దయ దక్షిణాయాలపై హాస్టల్లో నడుస్తున్నాయి. పొద్దున లేస్తే కేటీఆర్, కేసీఆర్‌ను తిట్టడమే తప్ప శాఖలపై రివ్యూ నిర్వహించే ఆలోచన ముఖ్యమంత్రికి లేదు. రాష్ట్రంలో ఏ ఒక్క రంగం సక్కగా లేదు అని జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.

ప్రభుత్వాసుపత్రికి వెళితే బయటకు వచ్చేదాకా నమ్మకం లేదు. కరోనా సమయంలో దేశానికే గర్వకారణంగా సేవలందించిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో మందులు లేక వైద్యానికి ఇబ్బంది నెలకొన్న పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ రంగం, విద్యారంగం, వైద్యరంగం ఏ ఒక్కరంగం కూడా రాష్ట్రంలో సక్కగా లేదు ఇంత మాత్రం దానికి రివ్యూలు ఎందుకు..? రైతు భరోసా 12 వేల కోట్లకు 6000 కోట్లు మాత్రమే ఇచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రులు పోటీలు పడి సంపాదించుకుంటున్నారు అని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని శాఖలు పనిచేయడం లేదని పనిచేసే శాఖ ఏదైనా ఉందంటే అది పోలీస్ శాఖనే. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలు జాగ్రత్తగా పని చేయాలి. ఎస్సై, సీఐలను మీరు కంట్రోల్ చేయాలి తప్ప కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాదు. పెద్దాపురం నుంచి మేళ్లచెరువు, డిండి వరకు ఫిర్యాదులు వస్తున్నాయని ప్రతిపక్ష నాయకుల మాటలను ఫార్వర్డ్ చేసిన పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బెదిరిస్తున్నారట. పోలీసులు ప్రజల కోసం పనిచేస్తూ బాధ్యతగా వ్యవహరించుకుంటే మంచిది అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.





యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కేసీఆర్ 10 ఏళ్లలో పంటకు ముందే యూరియా తెప్పించి అందుబాటులో ఉంచాడు. నేడు ముఖ్యమంత్రి యూరియా అందుబాటులో ఉందని చెబుతుంటే మంత్రులు మాత్రం కేంద్రం సహకరించడం లేదని చెబుతున్నారని ఇంతకంటే సిగ్గుమాలిన పని ఇంకోటి ఉండదు. ముఖ్యమంత్రి మాటలు రైతులను మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయి. పదేళ్లకు ముందు నీళ్ల గొడవలతో స్టేషన్లలో కేసులు ఉంటే మరల ఇప్పుడు యూరియా అడిగితే కేసులు పెట్టే పరిస్థితి వచ్చింది. నల్లగొండ విషయానికి వస్తే ఎస్ఎల్‌బీసీకి మళ్ళీ పోదాం అని అంటుండు ఆయన మరి వాటర్‌లో నీళ్లు కలుపుతాడు నీళ్లలో వాటర్ కలుపుతాడో. ఎస్ఎల్బీసీలో చచ్చిన శవాలను తీసేందుకు దిక్కులేదు అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. పోలీస్ వ్యవస్థలో గత పదిహేనులుగా తెలంగాణ దేశానికి నెంబర్ వన్‌గా ఉంది. ఎన్నో కేసులను ఛేదించింది. అలాంటిది తెలంగాణ పోలీసులు కించపరుస్తూ సిపిఐకి అప్పగించడం ఏమిటి..? మీ నాయకుడు రాహుల్ గాంధీ సీబీఐని బీజేపీకి పొలిటికల్ రిక్రూట్‌మెంట్ సెంటర్‌గా పని చేస్తుందని చెబుతుంటే నువ్వేమో అదే సీబీఐకి అప్పగించావు. సీబీఐకే కాదు అవసరమైతే ఎఫ్‌బీఐకి మోసాధాకు అప్పగించండి అని జగదీశ్ రెడ్డి సూచించారు.

# కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 5 ప్రతినిధి**

దుబ్బాక: కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల 10 వ రోజు కార్యక్రమాల్లో భాగంగా దుబ్బాకలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, అలాగే దుబ్బాక,మిరుదొడ్డి,భూంపల్లి మండలాల ఆశా వర్కర్లకు ఆహ్వానం అందజేసి,వారి శ్రమను గౌరవిస్తూ శ్రీ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు నిర్వహించడం విశేషం. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.








# కెన్యాలో ఘనంగా గణేశుడి నిమజ్జన సెలబ్రేషన్స్..

**ఐదు రోజులపాటు వినాయకుడికి పూజలు**



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్) :** ఒక మన దేశంలోనే కాకుండా గణనాథుడి నవరాత్రోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ఘనంగా సాగుతున్నాయి. కెన్యా దేశంలోని మొంబాసా ప్రాంతంలో స్థిరపడ్డ హైదరాబాద్ కు చెందిన ప్రవాసాంధ్రులు వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఐదు రోజుల పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో గణేశుడికి పూజలు నిర్వహించారు. కెన్యాలోని మొంబాసా ప్రాంత తెలుగు ప్రజలు సమీపంలోని సముద్రంలో పడవపై వెళ్ళి వినాయక నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా వినాయకుడి పాటలతో నృత్యాలు చేస్తూ చిన్న, పెద్దలు సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు. ఇక్కడున్న తెలుగు ప్రజలతో మొంబాసా తెలుగు అసోసియేషన్ (ఎంఓఎంటీఏ) ఏర్పాటుచేసినట్లు చైర్మన్ బి.వెంకటేశ్వర రావు తెలిపారు. ఇది మొదటి సారిగా ఇక్కడ వినాయక నవరాత్రోత్సవాలను నిర్వహించామని, ఇప్పటి నుంచి ప్రతి ఏటా కొనసాగిస్తామన్నారు. భక్తి భావంతో నిర్వహించిన గణనాథుడి వేడుకలు అందరికీ ఆత్మ సంతృప్తిని ఇచ్చాయని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.






# మహిళా ప్రతిభకు వేదికగా సోషల్ మీట్

**జూబ్లీహిల్స్‌లో కిట్టి పార్టీ, ఫ్యాషన్ షో**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ):**నేటి సమాజంలో మహిళల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చే వేదికగా భవ్యా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మకావు, జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకమైన సోషల్ మీట్ -అప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా నాయుడు నిర్వహించిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. అలాగే నిర్వహించిన కిట్టి పార్టీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రణతి అక్కినేని (పారు) గ్రీన్ ప్లాంట్స్‌ను మహిళలకు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో తమ తమ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. కెరీర్, పేరెంటింగ్, హెల్త్, ఫ్యాషన్, ఫిట్‌నెస్ తదితర అంశాలపై మహిళలు ఒకరితో ఒకరు అనుభవాలను పంచుకునే వేదికగా ఈ ప్లాట్‌ఫాం ఉపయోగపడింది.వ్యాపార రంగానికి చెందిన వారు కూడా ఈ వేదికలో చేరి ప్రత్యేకమైన మార్కెటింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి దర్శకుడు శేఖర్ (మాచర్ల నియోజకవర్గం) సతీమణి హాజరై పాల్గొని ఆకర్షణగా నిలిచారు. భవ్య రెడ్డి, లావణ్య, శైలజ,సుధా నాయుడు, తదితరులు పాల్గొన్నారు..

# అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ రెండు తోడు దొంగలే అని విమర్శలు చేశారు

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 5 ప్రతినిధి**వాయిస్ ఓవర్ సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ దుబ్బాక నియోజకవర్గ వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రేవంత్ రెడ్డి అధికారంలో కి రాకముందు ఎన్నో హామీలను ఇచ్చారని అన్నారు . పాణి సర్కార్లోకి వచ్చిన రేవంత్ రెడ్డి 22 నెలలు అవుతున్న ఇంతవరకు వికలాంగులకు వితంతువులకు దివ్యాంగులకు పెన్షన్ పెంచలేదని అన్నారు ప్రతిపక్ష నేత కెసిఆర్ పోరాటం ఏదైతే కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను పోరాడి ఇప్పించాల్సిన పింఛన్లు ఇప్పించకుండా ఫామ్ హౌస్ కే పరిమితమైపోయాడని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తామని 50 వేల మందిని మోసం చేసిందని అన్నారు కొత్త పెన్షన్లు సాంక్షన్ చేయడానికి ఎమ్మార్పీఎస్ కంకణం కట్టుకొని 33 జిల్లాలు తిరుగుతున్నాయి అని అన్నారు రేవంత్ రెడ్డి సర్కారు పెన్షన్లను పెంచకపోతే 33 జిల్లాలలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు అంతేకాకుండా 8వ తారీఖు నాడు మండల స్థాయిలో ఎమ్మార్వో కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు. 20వ తారీకు నాడు విజయవాడ హైదరాబాద్ రహదారిని కూడా ముట్టడిస్తామని అన్నారు. అయినా పెన్షన్లు సాంక్షన్ చేయకపోతే పల్లెటూరు నుంచి మొదలుకుంటే పట్నం దాకా రహదారులను దిగ్బంధం చేస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే పింఛన్లు అందించాలని ఆయన అన్నారు.




# తల్లి తర్వాత తల్లిలా చిన్నారులకు అన్ని సేవలు చేసేది అంగన్ వాడీలు

**సినీ హాస్య నటులు గౌతమ్ రాజ్**


**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్) :** తల్లి తర్వాత ఒక తల్లిలా చిన్నారుల ఆలనా, పాలన చూసేది అంగన్ వాడీ టీచర్లు అని సినీ హాస్య నటులు గౌతమ్ రాజ్ అన్నారు. శుక్రవారం పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు అంగన్వాడీ టీచర్లను ఘనంగా సన్మానించి, మెమొంటోస్ అందచేశారు. అనేక కష్టాలను ఓర్చుకొని, అన్నిటికీ ఓర్పుగా సేవలు అందిస్తున్న తమల్ని స్కై ఫౌండేషన్ నిర్వాహకులు గుర్తించి, సన్మానించడం తమ జీవితంలో మర్చిపోలేని సంతోషకరమైన ఘట్టమని అంగన్ వాడీ టీచర్లు అన్నారు. ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు అఖిల్. సాయి పాల్గొన్నారు.




# గురువుల రుణం తీర్చుకోలేనిది

**సర్వేపల్లి రాధాకృష్ణకు బీజేపీ నేతల నివాళులు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ) :** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా బిజెపి బన్సీలాల్ పేట డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ట్యాంక్ బండ్, వినాయక సాగర్ వద్ద సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు వెంకటరమణ , సికింద్రాబాద్ పార్లమెంటరీ బిజెపి కన్వీనర్ టి రాజశేఖర్ రెడ్డి , విచ్చేసి మార్గదర్శకం చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో నగర నాయకులు కేఎం కృష్ణ, ఎలకొండ శ్రీనివాస్ ముదిరాజ్, రామంచ మహేశ్,ఎస్ రాజు, ఏ శ్రీనివాస్, అమర్నాథ్, పవన్ పటేల్, శివరామకృష్ణ, బి పరమేష్, జే సాయినాథ్, సిల్వ రాజ్, డివిజన్ బీజేవైఎం నాయకులు గుండు సూర్య, పూజన్ మహిళా నాయకురాలు రాధికా దేశ్ పాండే, దిలారి లక్ష్మి పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ... టీచర్స్ డే సందర్భంగా ఈరోజు మన గురువులందరినీ కృషి చేసుకొని వారిని ఒకసారి పలకరించి టీచర్స్ డే శుభాకాంక్షలు తెలపాలని వారు చెప్పిన మంచి మాటలు గుర్తు చేసుకుని వీలైతే వారిని కలవాలని తెలిపారు



# మాజీ యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి కేటీఆర్

**అంత్యక్రియలు లో పాల్గొన్న నాయకులు దౌలాపూర్ గ్రామం జన సంద్రమైంది**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగదేపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ధైర్యంగా ఉండాలన్నారు. కేటీఆర్ తో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి లు అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇతర పార్టీ నాయకులు పరామర్శించారు. వారి వెంట ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి గజ్వేల్ మాజీ మునిసిపల్ చైర్మన్ యన్ సి రాజమౌళి చిట్టి దేవేందర్ రెడ్డి గుండా రంగారెడ్డి ఆలేటి ఇంద్రాసేనా రెడ్డి దేవి రవీందర్ కనకయ్య రజిత ఉప్పాల మెట్టయ్య కౌన్సిలర్స్ యన్ సి సంతోష్ మాజీ సర్పంచులు చంద్రశేఖర్ నరేష్ ఆలేటి సంతోష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కిరణ్ గౌడ్ భూమాయ్య మధుసుధన్ రెడ్డి బుద్ధ నాగరాజు ఇక్బాల్ కొన్నే జయమ్మ జంబూల శ్రీనివాస్ రెడ్డి కొండపాక మాజీ ఎంపీపీ దుర్గయ్య రాచమల్ల ఉపేందర్ రెడ్డి దుర్గయ్య కొంపల్లి మహేష్ ఉప సర్పంచ్లు బీ ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి నీ పరామర్శించిన సందీప్ రెడ్డి

**చేర్యాల, సెప్టెంబర్ 5 (సిద్దిపేట పవర్)** గజ్వేల్ నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జి, మాజీ FDC చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తల్లి వజ్రమ్మ చనిపోయిన విషయం తెలుసుకున్న సందీప్ రెడ్డి వారి స్వగ్రామానికి వెళ్ళి పరామర్శించి, నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ వంటేరు ప్రతాప్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని మనకు అందించిన వారి మాతృమూర్తి వజ్రమ్మ మరణం అత్యంత బాధాకరం అని, ఆ భగవంతుడు వజ్రమ్మ ఆత్మకి శాంతి చేకూర్చాలని కోరుకున్నారు..ఈ ఆపత్కర సమయంలో ప్రతాప్ రెడ్డి కి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అందరూ అండగా ఉంటామని సందీప్ రెడ్డి తెలిపారు..



# రక్తమూలుగ మార్పిడితో వందల మందికి కొత్త జీవితం

- **కిమ్స్ ఆసుపత్రిలో పదేళ్ళుగా రక్తమూలుగ మార్పిడి**
- **విదేశీ రోగులకు విజయవంతంగా చికిత్సలు**
- **50శాతం మ్యాచ్ ఉన్నా కూడ సత్ఫలితాలు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ):** రక్తక్యాన్సర్‌తో పాటు సికిల్ సెల్ డిసీజ్, తలసీమియా, ఎప్లాస్టిక్ ఎనీమియా వంటి తీవ్రమైన వ్యాధుల బాధితులకు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ప్రాణదాయక చికిత్సగా నిలుస్తోంది. ఈ సేవలో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రి పది సంవత్సరాలుగా విశేష ఫలితాలను సాధించింది. 50శాతం మ్యాచ్ ఉన్నా విజయవంతం మునుపటి కాలంలో రక్తమూలుగ దాతలు పెద్ద కుటుంబాల వల్ల సులభంగా లభించేవారు. ఇప్పుడు చిన్న కుటుంబాల కారణంగా దాతలు దొరకడం కష్టమవుతోంది. అలాంటి పరిస్థితుల్లో కేవలం 50శాతం మ్యాచ్ ఉన్నా కూడా అత్యాధునిక సాంకేతికతతో విజయవంతంగా మార్పిడి చేయగలగడం కిమ్స్ ప్రత్యేకతగా నిలిచింది.

**150 మందికి పైగా రోగులకు మార్పిడి**

గత పది ఏళ్లలో 150 మందికి పైగా రోగులకు రక్తమూలుగ మార్పిడి చేసి, సత్ఫలితాలు సాధించినట్లు హెమటో ఆంకాలజీ, స్టెమ్ సెల్, బోన్‌మారో ట్రాన్స్ ప్లాంట్ విభాగాధిపతి డా. నరేంద్రకుమార్ తోట తెలిపారు. జాతీయ సగటు కంటే మా ఆస్పత్రిలో విజయం శాతం ఎక్కువ. ఇది మా నిపుణుల ప్రతిభ, ఆధునిక సదుపాయాల ఫలితం అని ఆయన పేర్కొన్నారు.

**విదేశీ రోగులకూ సేవలు**

భారతీయులకే కాకుండా పలు ఆఫ్రికా, గల్ఫ్ దేశాల రోగులకు కూడా 50 శాతం మ్యాచ్ ఉన్నప్పటికీ విజయవంతంగా మార్పిడి చేశామని ఆయన వివరించారు. అయితే ఇన్ఫెక్షన్లు పెద్ద సవాలుగా నిలుస్తున్నాయని, వాటి నివారణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

**విజయోత్సవ వేడుక**

కిమ్స్ ఆస్పత్రి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ 10 ఏళ్ల విజయోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాదు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఫిలాంత్రోపిస్టులు సుధా రెడ్డి, పింకీ రెడ్డి, కిమ్స్ గ్రూప్ సీఎండీ డా. భాస్కర్ రావు, సీఈఓ డా. అభినయ్, మెడికల్ డైరెక్టర్ డా. సంబిత్ సాహు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బోన్ మారో దానం చేసిన దాతలు, విజయవంతంగా చికిత్స పొందిన రోగులు కూడా పాల్గొన్నారు. మరింత మంది ముందుకొచ్చి బోన్ మారో దానం చేస్తే, మరెన్నో ప్రాణాలు రక్షించవచ్చు అని డా. నరేంద్రకుమార్ తోట పిలుపునిచ్చారు.



# ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుకు ఆకర్షణ నామినేటెడ్

**16,375 బుక్స్ తో 24 లైబ్రరీలు ఏర్పాటు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 05 ( సిద్దిపేట పవర్ ) :**

చిన్నారుల్లో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేందుకు తన పాకెట్ మనీతో ఓపెన్ లైబ్రరీలను వరసగా ఏర్పాటు చేస్తున్న 9వ తరగతి చదువుతున్న13 ఏండ్ల చిన్నారి స్టూడెంట్ ఆకర్షణ ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుకు నామినేట్ అయింది. అనాధ వసతి గృహాలు, పాఠశాలల్లో ఇప్పటివరకు ఆకర్షణ 24 ఓపెన్ లైబ్రరీలను ప్రారంభించారు. ప్రైడ్ ఆఫ్ తెలంగాణ -2025 స్టార్ కిడ్ విభాగానికి నామినేట్ అయిన ఆకర్షణ కు ఓటు వేయాలంటే వెబ్‌సైట్ www.prideoftelangana.comలో Star Kid విభాగం ఎంచుకుని Akarshana Sathishకి ఓటు వేయాలి. లేదా SMSలో RTPOT 20 టైప్‌చేసి 9212356765కి పంపాలి. ఒక్కో మొబైల్‌నంబర్‌నుంచి ఒకే ఓటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఓటింగ్ సెప్టెంబర్ 5 నుంచి 20 వరకు ఉంటుందని ఆకర్షణ తండ్రి సతీష్ పేర్కొన్నారు.కాగా ఆకర్షణ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే 25వ ఓపెన్ లైబ్రరీని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు.



## వజ్రమ్మ కు నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నా టీపీసీసీ అదికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ పార్థివ దేహానికి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు నివాళులు అర్పించారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగుల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు తో కలసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.వజ్రమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జిల్లాలోని జగదేవపూర్ మండలం పరిధిలోని దౌలపూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు ముదిరాజు, హన్మంత రెడ్డి,గజ్వేల్ ఆత్మకమిటి డైరెక్టర్లు బుచ్చి రెడ్డి, రాజలింగం గౌడ్ మండల కాంగ్రెస్ sc సెల్ జిల్లా నాయకులు గ్యార రతన్ జగదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక నియోజకవర్గ చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 05. ప్రతినిధి**

వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగు వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ దుబ్బాక పట్టణంలోని రజినీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభను నిర్వహించడం జరిగింది.ఈ సభకు వి హెచ్ పి సి దుబ్బాక నియోజకవర్గం నాయకులు ముక్కపల్లి కనకరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దారుణంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్న ఒక్క రూపాయి పెన్షన్ కూడా పెన్షన్ లేదని అన్నారు. ముఖ్యమంత్రి పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి వచ్చిన నాయకుడు, ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి పుట్టి వచ్చిన నాయకుడు అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని అన్నారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 9 న హైదరాబాద్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని ఆరు మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున కదలి వచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మెదక్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్, సిద్దిపేట కో ఇంచార్జి మల్లిగారి యాదగిరి, జాతీయ ఎమ్ ఆర్ పి ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు, ఎమ్ఎస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్కపరశురామ్, ఎమ్ఎస్పి రాష్ట్ర నాయకులు మైసా రాములు, ఎమ్ఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్,విహెచ్పిఎస్ జిల్లా కోఆర్డినేటర్ చిట్యాల సంపత్, విహెచ్పిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెంద్యాల సమ్మయ్య, ఎమ్ఎస్పి అధికార ప్రతినిధి



చుంచు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జేపీ లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సింధు శ్రీహరి, దుబ్బాక నియోజకవర్గం ఇస్తారుగల్లా ఎల్లం, విహెచ్పిఎస్ విద్యార్థి జిల్లా అధ్యక్షులు జింక యాదగిరి, దౌల్తాబాద్ మండల ఇన్చార్జి గడ్డం వెంకటేష్, దుబ్బాక మండలం అధ్యక్షుడు దొమ్మాట జోగయ్య, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు దేవగిరి స్వామి, రాయపోలు మండల అధ్యక్షులు అయ్యంగారీ రవి, బొంపల్లి మండల అధ్యక్షులు కాకి కొండలు, ఎమ్మెస్పి మండల అధ్యక్షులు జీడిపల్లి రాజశేఖర్, తొగుట మండల అధ్యక్షులు, మన్నె కనకరాజు, విఎస్పీఎస్ నాయకులు వజపల్లి రాజేశ్వరరావు, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఇస్తారిగల రాజయ్య, ఎండి షాదుల్, ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు చెక్కపల్లి మహేష్, జనగామ విజయ్, గడ్డం యాదగిరి, రాయపోల్ మండలం రాజు, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బద్దిపడగ ఎల్లారెడ్డి, ఎమ్ ఎమ్ఎస్పఎస్, విహెచ్పిఎస్, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయ గణపతి నవరాత్రి ఉత్సవాలు అద్భుతం ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**అరటకు లో భోజనం అందజేసిన విఘ్నేశ్వర కమిటీ సభ్యులు అభినందనీయులు -- ఎన్ సీ రాజమౌళి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ ఆలయ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో 9రోజులు దిగ్విజయంగా అరిటాకులో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ దాదాపు 20వేల మందికి పైగా అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొనడం ప్రతిరోజు కూడా అరిటాకులో అన్నప్రసాదం జరిపించడం అలాగే ఇతర పూజది కార్యక్రమాలు భజన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగించినందుకు ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి, గణపతి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విఘ్నేశ్వర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి కి నివాళులర్పించిన గజ్వేల్ సిపిఐ పార్టీ నాయకులు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ :05** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యంతో జగదేవ్పూర్ మండల్ దౌవలపురంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ పార్టీ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానందరెడ్డి, గజ్వేల్ మండల్ మరియు నియోజకవర్గం ఇన్చార్జి శివలింగ కృష్ణ, గజ్వేల్ టౌన్ కార్యదర్శి స్వర్గం రాజేశం, నాయకులు మొట్ట శీను, తదితరులు వారి ముద్దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది.



## హైదరాబాద్‌లో గణనాథుడి నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశాం: జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్

- **మేయర్, కమిషనర్, జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**
- **శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో చేపట్టాలి**




**సిద్దిపేట పవర్, సిద్దిపేట బ్యూరో:** ఈ నెల 6 న జరగనున్న గణేష్ నిమజ్జనం ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్సేన్ సాగర్ క్రేన్ 4, 5 పాయింట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలతోపాటు అన్ని విభాగాలు వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. గణేష్ ఉత్సవ సమితులతో సమన్వయం చేస్తూ రేపటి మహా నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 1.50లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయ్యాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ సజావుగా నిమజ్జనం జరిగేలా ఒక బాహుబలి క్రేన్‌తో సహా మొత్తం 40 క్రేన్‌లు ఏర్పాటు చేశాం. గణేష్ ఉత్సవ సమితి తో సమన్వయం చేసుకుంటూఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా జరిగేలా చూస్తామన్నారు. అలాగే ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గం రోడ్ల మరమ్మత్తులు ఇప్పటికే పూర్తి చేశాం. ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాం," అని మంత్రి వెల్లడించారు.

## ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి

**ఆకునూరు ఎంపీపీఎస్ హెచ్ఎం అయోధ్య**

**చేర్యాల, సెప్టెంబర్ 05 (సిద్దిపేట పవర్)** ఉపాధ్యాయులే రేపటి తరానికి దిక్సూచి అని ఆకునూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య అన్నారు గురుపూజ దినోత్సవం సందర్భంగా స్కూలు టీచర్లను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతి లో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి చక్కని మార్గం వేసే బాధ్యత ఉపాధ్యాయునిదే అని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులగా తయారుచేసే గొప్ప పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, ఏ ఏపీసీ సభ్యులు అందే అశోక్, కాంప్లెక్స్ హెచ్ఎం శనిగరం వీరస్వామి, ఉపాధ్యాయులు నాగిళ్ళ శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, దాసరి సమ్మయ్య, చౌదరిపల్లి నరేష్, బండ సరోజిని దేవి, గిరక భవాని, తదితరులు పాల్గొన్నారు.




## మట్టి గణపతి మహా గణపతి

**108 కలశాలతో వినాయక నిమజ్జనం**

**సిద్దిపేట సెప్టెంబర్05** మట్టి గణపతి మహా గణపతి అని గణనాథుడు అంటే ప్రకృతి కిసిద్ధం మని చిలకమర్రి వెంకట రమణ అన్నారు.. సిద్దిపేట గణేష్ నగర్ శ్రీ ప్రసన్న ఆంజనేయ దేవాస్థానం లో ఏర్పాటు చేసిన సిద్ధివినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు వినాయక నిమజ్జనాన్ని అలయప్రాంగణంలో108 కలశాలలకు మహిళల చేత పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ ని మార్జనం నిర్వహిస్తున్నామన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతి మహా గణపతి అని వినాయకుడు విఘ్నాలను తొలగిపోతాయని మట్టి గణపతి ని పూజించి తొమ్మిది రోజుల పాటు పూజలు చేసి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం మహిళలతో 108 కలశాలతో నిమార్జనం చేయడం జరుగుతుందన్నారు.. గత సంవత్సరం నుంచి కొలువైనాచోటే కలశాలతో నిమార్జనం చేస్తున్నామని తెలిపారు..



## విద్యారంగంలో అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి మొదటి స్థానంలో నిలిచిన సిద్దిపేట జిల్లా

**సి ఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**



**సిద్దిపేట పవర్ , సిద్దిపేట బ్యూరో:** విద్యారంగంలో అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి లో మొదటి స్థానంలో సిద్దిపేట జిల్లా నిలిచింది ఈ సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్ప కళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కే. హేమావతి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట విద్యారంగంలో అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి మొదటి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తు గత మూడు సంవత్సరాలు ఓవరాల్ పర్ఫామెన్స్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉన్నదని, అవార్డు రావడం వెనుక విద్యాశాఖ మరియు విద్యాశాఖకు సహకరించిన జిల్లా అధికార యంత్రంగం కృషి ఉందని అందరికీ అభినందనలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఉత్తమ జిల్లా విద్యాశాఖ అధికారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ తో కలిసి అవార్డు పొందడం విద్యాశాఖ అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలకు అందరికీ గర్వకారణమని, ఈ అవార్డు రావడం వెనుక ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల కృషి అలాగే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల ప్రోత్సాహం ఉందని తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, మున్ముందు విద్యారంగంలో సిద్ధపేట జిల్లా మరిన్ని అంశాలలో ఉన్నత స్థానాల్లో నిలబడేలా అందరి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## పెద్ద గుండవెల్లి లో ఘనంగా రామసేన యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ ఐదు ప్రతినిధి** రామసేన యూత్ 25 వ వినాయక ఉత్సవాల నిమజ్జనం ఘనంగా నిర్వహించడం జరిగింది. దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామం రామసేన యూత్ వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. హిందూ కార్యక్రమాలు ఉత్సవాలు హిందూ సంఘటనకు మూలం అని చెప్పారు.సమస్త హైందవ చైతన్యమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. కులాలకు అతీతంగా అందరూ కలసి హిందూ శక్తి చాటాలని పిలుపునిచ్చారు.యువత గొప్పవ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.



## లచ్చ పేట10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బంగారయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శ

**కూరపాటి నాగమ్మ కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అశ్రునివాళి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 5 ప్రతినిధి** దుబ్బాక : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట 10వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బంగారయ్య మాతృమూర్తి నాగమ్మ నిన్న రాత్రి మరణించారు.. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లచ్చపేట లో ఆమె భౌతిక కాయానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కూరపాటి బంగారయ్య ను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.



## వజ్రమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నా టిపిసిసి అదికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ :05** తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ పార్థీవ దేహానికి టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి భండారు శ్రీకాంత్ రావు నివాళులు అర్పించారు. తన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగుల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు, తో కలసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు జగదేవపూర్ మండలం పరిధిలోని దౌలపూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు ముదిరాజు,హన్మంత రెడ్డి, గజ్వేల్ ఆత్మకమిటి డైరెక్టర్లు బుచ్చి రెడ్డి, రాజలింగం గౌడ్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గ్యార రతన్ జగదేవపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

